స్వచ్ఛత పాటించాల్సిందే..

తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్

శామీర్‌పేట, మే 27 : తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని హోటల్స్, ఫాస్ట్‌ఫుడ్, జూస్ సెంటర్లు, మాంస దుకాణం నిర్వాహకులు స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రతను పటించాల్సిందేనని మున్సిపాలిటీ కమిషనర్ వెంకట గోపాల్ సూచించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలపై హోటల్ యాజమాన్యం, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వాహకులకు, వ్యాపారస్తులకు సూచనలు చేశా రు. హోటల్స్‌లో ఉపయోగించే ఆహార పదార్థాలు ఎక్కువ రోజులు నిలువ లేకుండా ఎప్పటికప్పుడు సమకూర్చుకోవాలన్నారు. వంట సామగ్రికి సంబంధించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, ఆహార సామగ్రిని ఫ్రిడ్జిలో నిల్వ ఉంచరాదని సూచించారు. పూర్తిగా రిఫైండ్ ఆయిల్ మాత్రమే వాడాలని, ఒక్కసారి వాడిన నూనే మళ్లీ వాడకూడదన్నారు. హోటల్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని , మురుగునీరు నిలువ లేకుండా చూడాలన్నారు. పట్టణ పరిధిలో వాణిజ్య సముదాయాల యాజమానులు 75 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న సింగల్ యూజ్ ప్లాస్టిక్(ఎస్‌యూపీ) తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, విక్రయం, వినియోగంపై పూర్తి నిషేధం విధించడం జరిగిందని ..ఈ నిబంధన అతిక్రమించినవారు శిక్షార్హులు అన్నారు. ముఖ్యంగా చికెన్, మటన్, చేపల విక్రయదారులు, దుకాణాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, ఆరు బయట ప్రాంతాల్లో ఎక్కువగా వ్యాపారం చేయవద్దన్నారు. జూస్ సెంటర్ల నిర్వాహకులు పాడైన, కుళ్లిపోయిన పండ్లను వాడరాదన్నారు. సూచనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలి

మూడుచింతలపల్లి మండలంలో నర్సరీని సందర్శిస్తున్న ప్రత్యేక అధికారులు

ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ ప్రత్యేక అధికారులు

శామీర్‌పేట, మే 27 : ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచుతూ ప్రజలను భాగస్వాములు చేయాలని ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్రస్థాయి ప్రత్యేక అధికారులు మమ త, శివ అన్నారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని లాల్‌గడి మలక్‌పేట, జగ్గంగూడ గ్రామాల్లో వారు సోమవారం పర్యటించి ..ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..గ్రామీణ ప్రాంతాల్లో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. పూర్తిస్థాయిలో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, డంపింగ్ యార్డు, వైకుంఠధామాల ఏర్పాటు, వాటి నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ఈసీ సూర్య, ఎస్‌బీఎం సిబ్బంది శ్రావణ్, రామ్ నారాయణ, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో ఎమ్మెల్యే మల్లారెడ్డికి స్వాగతం

అమెరికా పర్యటనకు వెళ్లిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. మేడ్చల్ నియోజకవర్గ దమ్మాయిగూడ గ్రామానికి చెందిన డొంకేని సురేందర్ గౌడ్ కుటుంబసభ్యులు మల్లారెడ్డికి స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. అమెరికాలో ఉన్న తెలుగు ప్రజలను అప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. – మేడ్చల్ కలెక్టరేట్, మే 27

రామంతాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి

రాంశంకర్‌నగర్‌లో సీవరేజ్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్, మే 27 : రామంతాపూర్ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ బండారు శ్రీవాణి తెలిపారు. సోమవారం డివిజన్ పరిధి లోని రాంశంకర్‌నగర్‌లో సీవరేజ్ పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రూ.12 లక్షల వ్యయంతో చేపట్టిన సీవరేజ్ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే డివిజన్‌లో ఉన్న సమస్యలను గుర్తిం చి అధికారుల దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. పలువురు స్థానికులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన కాకతీయనగర్ కాలనీ నాయకులు

మల్కాజిగిరి, మే 27: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వినాయక్‌నగర్ డివిజన్ కాకతీయనగర్ కాల నీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానికులు సోమవారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లవంటి మౌలిక సదు పాయాలు కల్పిస్తామని అన్నారు. అధికారులతో సర్వే చేయించి నివేదికలు ప్రభుత్వానికి అందజేస్తామని, నిధులు మంజూరైన వెంట నే అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేపీసీ వెంకన్న, బాబురావు, తిప్పారెడ్డి, రాజేశ్, సాయిప్రసాద్, సుబ్బారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

చెత్త రీసైక్లింగ్ విధానంపై చిన్నారులకు అవగాహన

అడ్డగుట్ట, మే 27 : యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వివిధ బస్తీలకు చెందిన చిన్నారులకు చెత్త రీసైక్లింగ్‌పై అవగాహన కల్పించారు.అడ్డగుట్ట, అంబేద్కర్‌నగర్, రసూల్‌పురా, మడ్‌ఫోర్టు ప్రాంతాల నుంచి సుమారు 32 మంది చిన్నారులను సైనిక్‌పురిలోని చెత్త డంపింగ్ యార్డుకు తీసుకెళ్లి చెత్త సేకరణ, రీసైక్లింగ్ గురించి వివరించారు. యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

శానిటరీ నాప్‌కిన్ తయారీ యూనిట్ ప్రారంభం

శంషాబాద్ రూరల్ : శంషాబాద్‌లో శానిటరీ నాప్‌కిన్ తయారీ యూనిట్‌ను అమెజాన్ మద్దతుతో ప్రారంభించినట్లు అమెజాన్ ఇండియా కమ్యూనిటీ ఎంగేజ్‌మేంట్ లీడ్ మనీషా పాటిల్ తెలిపారు. సోమవారం చిన్నగోల్కొండలో యూనిట్ ప్రారంభం అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలను దృష్టిలో పెట్టుకొని వారికి ఉపాధి అవకావాలు కల్పించడం కోసం యూనిట్ ప్రారంభించామన్నారు. గంటకు 1200 ప్యాడ్లలను తయారు చేస్తామని వివరించారు. మహిళ సంఘాలు, ఎన్‌జీవోల ద్వారా అవగాహన కల్పిస్తామని చెప్పారు.

TELE CALLERS WANTED

Graduates with good communication skills in English, Hindi, Telugu

SALARY - Rs.18,000/- to Rs.20,000/- PM & 5% INCENTIVE

NALLA MALLA REDDY PUBLICATIONS P. LTD
DIVYANAGAR, Near Narapally at 16th KM from Hyderabad on Warangal Highway, Ghatkesar Mandal, Medchal Dist. 500088
Phones : 9133377095, 9133377096

నాణ్యమైన ఇంటర్ విద్యకోసం
చక్కటి వాతావరణంలో క్రమశిక్షణకు మారు పేరైన
నల్లమల్లారెడ్డి జూనియర్ కాలేజ్ లో
BiPC | M.P.C | M.E.C | C.E.C లో
చేరండి, మీ పిల్లలను చేర్పిచండి
విశాలమైన భవనంలో చక్కటి క్లాస్‌రూమ్స్,ల్యాబ్స్,లైబ్రరి, ప్లేగ్రౌండ్స్
IIT / NEET / JEE మరియు EAPCET ల్లో కోచింగ్
డే-కం-రెసిడెన్షియల్
బాల బాలికలకు వేర్వేరు హాస్టళ్ళు
ఘట్‌కేసర్ మరియు ఉప్పల్ ప్రాంతాలకు బస్ సౌకర్యం కలదు
WHY WHAT HOW
NALLA MALLA REDDY JUNIOR COLLEGE
DIVYANAGAR College Code : 59369
Near Narapally at 16th KM from Hyderabad to Warangal Highway
Call: 8497999904/05, 9133377095/96

అన్నపూర్ణకాలనీలో మున్సిపల్ సిబ్బందికి సూచనలిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

చెత్తను తొలగించాలి ..

మల్లాపూర్, మే 27 : కాలనీల్లోని ఖాళీ ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని కార్పొరేటర్ ప్రభుదాస్ శానిటరీ సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో కలిసి అన్నపూర్ణకాలనీలో పర్యటించారు. ఖాళీ ప్లాట్లలో పేరుకుపోయిన చెత్తకుప్పలను తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పాండాల నర్సింహగౌడ్, సంజయ్‌నాయక్, రాజమల్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చిలుకానగర్ డివిజన్‌లో సీవరేజ్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత

సీవరేజ్ పనుల పరిశీలన

రామంతాపూర్ , మే 27 : చిలుకానగర్ డివిజన్, సాయిరాం కాలనీలో సోమవారం సీవరేజ్ పనులను కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామన్నారు. డివిజన్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏజీఎం సత్యనారాయణ, నాయకులు ఏదుల కొండల్‌రెడ్డి, కొక్కండ జగన్ , బాలు, శ్యామ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం

కీసరగుట్టలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

కీసర, మే 27: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామివారికి గర్భాలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. సోమవారం శివభక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. మరికొంతమంది భక్తులు గర్భాలయంలో స్వామివారికి తేనె, ఆవుపాలు, పంచామృతంతో అభిషేకం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు . భక్తులకు ఎ లాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

పలు గ్రామాల్లో విద్యుత్ మరమ్మతులు..

కీసర, మే 27: ఆదివారం కురిసిన భారీ వర్షం, గాలికి కీసర మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోయి పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెంటనే మండల విద్యుత్ అధికారులు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా మరమ్మతులు చేపట్టారు. బర్సీగూడ మెయిన్‌రోడ్డులో విరిగిన విద్యుత్ స్తంభాలకు, గోధుమకుంటలోని పలు కాలనీల్లో విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేపట్టారు.

గోధుమకుంటలో విద్యుత్ స్తంభం మీద మరమ్మతు చేస్తున్న విద్యుత్‌శాఖ సిబ్బంది

మృతుల కుటుంబీకులకు ఆర్థిక సాయం

కీసర, మే 27: కీసర మండల కేంద్రంలో పూండ్రు రమేశ్, కీసరదాయరలో గండు సత్తమ్మలు మృతిచెందగా..సోమవారం కీసర మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్తా వారి కుటుంబ సభ్యులను కలిసి.. పరామర్శించి.. ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు రమేశ్‌ముదిరాజ్, మొరుగు దశరథ, శీలం సురేందర్, తుడుం ఆగమయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

హబ్సిగూడ డివిజన్, హరిజన బస్తీలో..

రామంతాపూర్, మే 27 : హబ్సిగూడ డివిజన్, హరిజన బస్తీలో బీఆర్ఎస్ కార్యకర్త నర్సింగ్‌రావు తల్లి పోచమ్మ మృతి చెందగా.. బీఆర్ఎస్ నాయకులు కంచర్ల సోమిరెడ్డి, లక్ష్మీనారాయణలు సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మృతురాలి మనవడికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్, లింగా నాయక్, నాని, దినేశ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

హరిజన బస్తీలో మృతురాలు పోచమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిరాశ్రయులకు అన్నదానం

సికింద్రాబాద్, మే 27: పేదలకు సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉంటుందని సీతాఫల్‌మండికి చెందిన సంఘ సేవకుడు బంగారి సాయికృష్ణ అన్నారు. ఆదివారం రాత్రి సికింద్రాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్డుపైన నివాసం ఉంటున్న అనాథలు, నిరాశ్రయులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు.

రహదారుల్లో చెత్త పారవేస్తే చర్యలు

డీసీ ముకుంద్‌రెడ్డి, సర్కిల్ వైద్యాధికారి వెంకటరమణ

కమలానగర్‌లో ఆటో మొబైల్‌షాప్‌కు జరిమానా విధిస్తున్న పారిశుధ్య సిబ్బంది

చర్లపల్లి, మే 27 : కాప్రా సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల్లో నిబంధనలకు విరుద్ధంగా గ్యారెజీలను ఏర్పాటు చేసి ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి ..చెత్తను పారవేస్తే తగు చర్యలు తీసుకుంటామని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డి, సర్కిల్ వైద్యాధికారి వెంకటరమణలు పేర్కొన్నారు. ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని నార్త్ కమలానగర్‌లోని అంతర్గత రహదారిలో ద్విచక్రవాహనాల రిపేర్‌వల్ల రోడ్డుపైకి ఆయిల్ వస్తుండటంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఫిర్యాదు చేయడంతో సోమవారం అధికారులు సందర్శించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీవాసులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ సర్కిల్‌లో భాగస్వాములు కావాలని సూ చించారు. ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారుల్లో చెత్త పారవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. కా ర్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ నాగరాజు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

వంగిన విద్యుత్ స్తంభాలను తొలగించండి

మల్కాజిగిరి, మే 27: విద్యుత్ ప్రమాదాలు జరగకముందే వంగిన విద్యుత్ స్తంభాలను తొలగించాలని మహిళా నాయకులు కోరుతున్నారు. ఆదివారం రాత్రి ఈదురు గాలులతోపాటు వర్షం రావడంతో దీన్‌దయాళ్‌నగర్, వినాయక్‌నగర్ బస్తీలోని 11కేవీ విద్యుత్ స్తంభాలు వంగిపోయా యి. గతంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచలేక పోవడంతో విద్యుత్ షాక్ కొట్టి బాబు మరణించాడని, మళ్లీ అలాంటి ఘటన జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్‌కు లీకేజీ..

ఏడాదిగా వృథాగాపోతున్న నీరు.. పట్టించుకోని అధికారులు

వృథాగా పోతున్న తాగునీరు

మేడ్చల్, మార్చి 26 : నిర్లక్ష్యానికి పరాకాష్ట ఇది. ఒక నెల కాదు, రెండు నెలలు కాదు.. దాదాపు ఏడాది దాటి పోయింది. అయినా పైపులైన్ లీకేజీ గురించి పట్టించుకోవడం లేదు. నీటి కరువుతో అల్లాడే మేడ్చల్ పట్టణానికి గత ప్రభుత్వం స్వచ్ఛమైన నీటిని అందించాలన్న గొప్ప సంకల్పంతో రూపొందించిన మిషన్ భగీరథ నీటి లక్ష్యం అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారిపోయే పరిస్థితి ఏర్పడింది. మేడ్చల్ నుంచి కిష్టాపూర్‌కు వెళ్లే దారిలో సూర్య హాస్పటల్ సమీపంలో మిషన్ భగీరథ మెయిన్ పైపులైన్ లీకేజీ అవుతుంది. నీటి సరఫరా జరిగినప్పుడల్లా నీరు వృథాగా పోతుంది. కొంత నీరు పక్కనే ఉన్న మురికి కాల్వలోకి, మరికొంత నీరు రోడ్డు మీదుగా ముందుకు వెళ్తుంది. పైపులైన్ లీకేజీ కారణంగా నీరు వృథాగా పోవడమే కాకుండా కలుషిత నీరు గృహాలకు చేరే పరిస్థితి ఏర్పడింది. నిరంతరం రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై నీరు వృథా పోతున్నా అధికారుల కళ్లకు కన్పించడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై మిషన్ భగీరథ డిప్యూటీ ఈఈ మహేందర్‌ను వివరణ కోరగా ..ఏడాదిగా నీరు వృథాగా పోతుందా? అని అన్నారు. ఇది తమ దృష్టికి రాలేదని, శాఖ అధికారులతో క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి, తమ పరిధిలోకి వచ్చే సమస్య అయితే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాగా కమిషనర్ నాగిరెడ్డిని వివరణ కోరగా.. కిష్టాపూర్ రోడ్డుతో పాటు గ్రంథాలయం సమీపంలో కూడా మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు మిషన్ భగీరథ అధికారులతో పాటు అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. మైనర్ ప్రాబ్లం అని పక్కనే పెడుతున్నారో ఏమో తెలియదు కానీ పరిష్కరించడం లేదన్నారు.

డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలి

బన్సీలాల్‌పేట్, మే 27 : చాచానెహ్రూ నగర్ బస్తీలో తాగునీటి, డ్రైనేజీ పైపులైన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని జలమండలి జనరల్ మేనేజర్ కేఎస్ వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం బోయిగూడ సెక్షన్ డీజీఎం బ్రహ్మారెడ్డితో కలిసి ఆయన చాచానెహ్రూనగర్‌లో పర్యటించారు. బస్తీలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. మ్యాన్‌హోల్స్ మూతలు కొత్తవి ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈసందర్భంగా బీఆర్‌ఎస్ నేత లక్ష్మీపతి.. పనుల్లో జాప్యం జరుగుతుందన్నారు.

డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి

చర్లపల్లి, మే 27 : చర్లపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని భరత్‌నగర్‌లో జీహెచ్‌ఎంసీ యూజీడీ ఏఈ సంతోష్, ఇంజినీరింగ్ ఏఈ కీర్తితో కలిసి ఆమె పర్యటించి దెబ్బతిన్న సీవరేజ్ ఔట్‌లెట్‌ను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, భరత్‌నగర్ లో డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

మేడ్చల్ కలెక్టరేట్, మే 27 : విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం నాగారంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ కామేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ విజయపురి కాలనీ ఫీడర్ పరిధిలోని విజయపురి కాలనీ, ఎస్‌వీ నగర్, బాబూజీనగర్, మామిళ్ల నారాయణ కాలనీలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ ఎస్‌వీ నగర్ ఫీడర్ పరిధిలోని ఉషోదయ కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీ, ఎస్‌వీ నగర్, పీఎంఆర్ ఎన్‌క్లేవ్, ఎస్‌ఎంహెచ్ ప్లాజా, వెంకటాద్రి కాలనీ, మామిళ్ల నారాయణ కాలనీ, వీఎస్‌ఎన్ గార్డెన్, బ్రహ్మయ్య కాలనీ, ఈశ్వరిపురి కాలనీ, సాయి నివాస్ నగర్, జీపీ కాలనీ, సాయిశుక్ల కాలనీ, కేకే గార్డెన్, సంఘమిత్ర కాలనీ, తదితర కాలనీల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

చెన్నాపురం ఫీడర్ పరిధిలో..

జవహర్‌నగర్, మే 27: 11కేవీ చెన్నాపురం ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల నరికివేత, మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరా యం కలుగుతుందని బాలాజీనగర్ విద్యుత్ ఏఈ ఎర్రన్న ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మీనర్సింహస్వామి ఫీడర్ పరిధిలోని చెన్నాపురం, లక్ష్మీనగర్‌కట్టా, నెహ్రూనగర్, శివనగర్, జయశంకర్‌కాలనీ, లెప్రాసీకాలనీ, మదర్‌థెరిస్సాకాలనీ, సిటిజెన్స్‌కాలనీ, శాంతి నగర్, మూడుగుళ్లు, చిలుకలబిల్డింగ్, రేణుకా ఎల్లమ్మ టెంపుల్, ఆదర్శనగర్, వికలాంగులకాలనీ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, అలాగే.. చెన్నాపూర్ ఫీడర్ పరిధిలోని సీఆర్‌పీఎఫ్, మల్లెలగూడ, అరుంధతినగర్, ఫారూఖ్‌బస్తీ, ఫారానగర్, మల్కారం, డంపింగ్‌యార్డు, పుల్లయ్య క్రషర్, గోశాల ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

కేశవరం సబ్ స్టేషన్ పరిధిలో..

శామీర్‌పేట, మే 27 : 11కేవీ కేశవరం సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ ఆద్రాస్‌పల్లి ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1:30 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. అలాగే.. 11కేవీ ఉద్దెమర్రి ఫీడర్ పరిధిలోని కేశవరం గ్రామ రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ క్షేత్రాలకు మధ్యాహ్నం 2 నుంచి సాయం త్రం 5 గంటల విద్యుత్ సరఫరా ఉండదని అన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రజలు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో..

మల్కాజిగిరి, మే 27: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని జేకే కాలనీ, వాయుపురికాలనీ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలోని నార్త్, ఈస్ట్ కాకతీయనగర్, వినోభానగర్ పరిసర ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం 3.00 నుంచి 4.30గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

సీడీఎఫ్‌డీ ఫీడర్ పరిధిలో ..

రామంతాపూర్, మే 27 : సీడీఎఫ్‌డీ ఫీడర్ పరిధిలో చెట్ల కటింగ్ కారణంగా మంగళవారం ఉదయం 9 నుం చి 10.30 గంటల వరకు ఉప్పల్ జీహెచ్‌ఎంసీ ఆఫీస్, ఎంఆర్‌వో ఆఫీస్, డీఎంహెచ్‌వో, ఎస్‌ఈ ఆఫీస్ ,టీఎస్‌ఎస్ పీడీసీఎల్ , పోలీస్ స్టేషన్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ ఏఈ నిఖిల్ తెలిపారు.

బోడుప్పల్ ఫీడర్ పరిధిలో.

బోడుప్పల్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉప్పల్ మెయిన్ రోడ్డు, సాయిరాం నగర్, టీఎక్స్ ఆసుపత్రి ఏరియా, పాత భరత్‌నగర్, ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

సెక్యూరిటీ, ఫెర్రో కాస్ట్ ఫీడర్ పరిధిలో..

సెక్యూరిటీ, ఫెర్రో కాస్ట్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉప్పల్ ఐడీఏ ,హైదరాబాద్ సెక్యూరిటీ , ఫెర్రో కాస్ట్, హఫ్‌టన్, మధుపుడ్స్, రిచికాన్ ఫార్మా, ఎగ్‌వుడ్, మధు ఇంజినీరింగ్ వర్క్స్, నుష్‌రాత్ మెటల్స్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఏఈ కిరణ్‌కుమార్ తెలిపారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client has entered into an agreement of sale with to purchase the below mentioned schedule of property from its owner viz. **Mrs. JAYASHREE W/o. Sri Vinay Raj Sony** aged about 52 Years, Occupation: House Wife, Resident of No.15, Jeera, Secunderabad and paid substantial amount towards part sale consideration.

SCHEDULE OF PROPERTY

All that the Residential House bearing No. 30-266/10A, On Plot No.10D, in part of Survey Nos.298/1 and 303/1, admeasuring 213.33 Sq.Yds, or 178.34 Sq.Mtrs., Plinth area of 1100 Sft, of R.C.C, Roof on Pillars, Situated at Venkateshwara Nagar, Officers Colony, Malkajgiri, Under G.H.M.C., Malkajgiri Circle, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District, Telangana and Bounded by: North: 25'-0" wide Road, South: Neighbour's House, East: Plot No:10-C, West: 30'-0" Wide Road.

If any person or persons are having any claim or interest or objections in respect of the above said schedule of property shall be produce documents before the undersigned with original documents within seven days failing which this transaction will be proceeded further, thereafter no objections will be entertained.

Sd/- M/s. A. SRINIVASA RAO, BANALA SIVARAMI REDDY, P. SWARNA SOUNDHARYA
Advocates
Plot No: 106, Venkateshwara Nagar, Moulaali, Hyderabad-500040,
Cell: 9848288436, 9666682466, 9490096622.

IN THE COURT OF THE HON'BLE MACT-CUM-XIII Addl., DISTRICT JUDGE, R.R. DISTRICT :: AT L.B.NAGAR
O.P.No. 94 OF 2022

Between:
CH. Shivani, Bening Minor Rep, by Her Father Ch. Krishna ... Petitioner
AND
A. Sambaiah Chary and an other ... Respondents

To,
A. Sambaiah Chary S/o Narsumha Rao, Aged: Major, Occ: Owner of Crime Vehichle R/o. Devarayamzal Vill, Shamirpet Mdl., M.M. Dist., N/o. 10-15-108, Mamindlaguda Vill & Mdl, Khammam Dist., ... (Respondent No.1)

NOTICE

Please take notice that the petitoner filed the above O.P.No. 94/2022 for compensation against you and another. And the Hon'ble court was pleased to posted the above matter to 06.06.2024 for your appearance. Make it convenience to appear on the said date at 10.30 AM before this Hon'ble court, either in person or through Advocate, failing which the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)
Sd/- **B. RAM MOHAN,** Advocate
2-111, Sree Nilayam, Aliabad, Shamirpet, M.M. Dist.,
Counsel for the petitioner